రైతులను మోసం చేస్తున్న ప్రభుత్వం



చింతపల్లి : దిష్టిబొమ్మ దహనం చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు



తిరుమలగిరి : ధర్నా చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు

మిర్యాలగూడ : రైతులకు రైతు భరోసా నిధులు అందించకుండా రైతులను రాష్ట్ర ప్రభుత్వం మోసం చేస్తుందని మాజీ ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్‌రావు అన్నారు. బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఇచ్చిన పిలుపుమేరకు ఆదివారం పట్టణంలోని రాజీవ్‌చౌక్ వద్ద సీఎం రేవంత్‌రెడ్డి దిష్టిబొమ్మను దహనం చేశారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే తిప్పన విజయసింహారెడ్డి, దుర్గంపూడి నారాయణరెడ్డి, చింతరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి, మోసిన్‌అలీ, పాలుట్ల బాబయ్య, నామిరెడ్డి కరుణాకర్‌రెడ్డి, అన్నభీమోజు నాగార్జునచారి, శ్రీనివాస్‌రెడ్డి, లలితహాతీరాం నాయక్, సంపత్, ఇలియాస్‌ఖాన్ పాల్గొన్నారు.

సీఎం దిష్టిబొమ్మ దహనం

హాలియా : ఖరీఫ్ సీజన్‌కు రైతు భరోసా లేనట్లేనని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ప్రకటించిన వ్యాఖ్యలకు నిరసనగా ఆదివారం హాలియా పట్టణంలో బీఆర్ఎస్ నేతలు నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ పార్టీ నాయకులు సీఎం రేవంత్‌రెడ్డి దిష్టిబొమ్మను దహనం చేసి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో హాలియా పట్టణ బీఆర్ఎస్ అధ్యక్షుడు వడ్డె సతీష్‌రెడ్డి, కార్యదర్శి దోరేపల్లి వెంకటేశ్వర్లు, వెంకటేశ్వర్లు, మాజీ డైరెక్టర్ రాంబాబు, కోఆప్షన్ మెంబర్ లింగయ్య, ఎల్లయ్య, షేక్ హుస్సేన్ ఉన్నారు.

రైతు సంక్షేమాన్ని విస్మరించిన ప్రభుత్వం

దేవరకొండ : రైతు సంక్షేమాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా విస్మరించిందని బీఆర్ఎస్ సీనియర్ నాయకులు గాజుల ఆంజనేయులు అన్నారు. ఆదివారం బీఆర్ఎస్ ఆధ్వర్యంలో చేపట్టిన రాస్తారోకోలో ఆయన మాట్లాడారు. రై .ఈ కార్యక్రమంలో నాయకులు చింతపల్లి సుభాష్,వేముల రాజు, బొడ్డుపల్లి కృష్ణ, నర్సింహ, జానీబాబా, అఫ్రోజ్, లోహిత్‌రెడ్డి, సత్యనారాయణ, రేణు, మధు, పాల్గొన్నారు.

డిండి : రాష్ట్ర ప్రభుత్వం రైతులకు రైతు భరోసా ఇవ్వని కారణంగా బీఆర్ఎస్ రాష్ట్ర శాఖ పిలుపుమేరకు ఆదివారం మండల కేంద్రంలో ఆ పార్టీ నాయకులు కార్యకర్తలు నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా స్థానిక రాజీవ్ గాంధీ చౌరస్తా వద్ద సీఎం రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మను దహనం చేశారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ డిండి పట్టణ అధ్యక్షుడు గిరమోని శ్రీను, బలముల తిరుపతయ్య, గుర్రం సురేష్, పున్న లింగమయ్య, గొడుగు శ్రీశైలం, రషీద్, భాషిద్, నజీర్ తదితరులు పాల్గొన్నారు.

త్రిపురారం : రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వ పాలనలో రైతులను అన్ని విధాలుగా మోసం చేస్తుందని ఎమ్మెల్సీ ఎంసీ కోటిరెడ్డి అన్నారు. ఆదివారం మండల కేంద్రంలో రైతు భరోసా పథకంపై కాంగ్రెస్ ప్రభుత్వ తీరును ఖండిస్తూ సాగర్ రోడ్డుపై బైఠాయించి నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ మాట్లాడారు. ఈ కార్యక్రమంలో మాజీ ట్రైకార్ చైర్మన్ ఇస్లావత్ రాంచందర్ నాయక్, త్రిపురారం మాజీ చైర్మన్ అనుముల శ్రీనివాస్ రెడ్డి, కామర్ల జానయ్య, వెంకటాచారి, శ్యాంసుందర్ రెడ్డి, బైరం కృష్ణ, వెంకటేశ్వర్లు, వెంకట్ రెడ్డి, షేక్ దస్తగిరి, శ్రీనివాస్, చందు పాల్గొన్నారు.

తిరుమలగిరి(నాగార్జునసాగర్) : రైతుబంధును రాష్ట్ర ప్రభుత్వం ఇవ్వకపోవడాన్ని నిరసిస్తూ పార్టీ పిలుపు మేరకు ఆదివారం మండల కేంద్రంలో బీఆర్ఎస్ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్‌రెడ్డి దిష్టి బొమ్మను దహనం చేశారు. కార్యక్రమంలో మండల అధ్యక్షుడు పిడిగం నాగయ్య, బిక్షా నాయక్, మేరావత్ హాతీరాం, కొత్తపల్లి శ్రీను, బాబు, శంకర్, రవి, భగ్గు, మల్లయ్య, బుచ్చిబాబు, అబ్బయ్య, కొండలు తదితరులు పాల్గొన్నారు.

చందంపేట : మండల కేంద్రంలో బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి దిష్టిబొమ్మను దహనం చేశారు. రాష్ట్ర సర్పంచ్ ఫోరం మాజీ అధ్యక్షుడు జర్పుల లోక్యనాయక్ మాట్లాడారు. ఈ కార్యక్రమంలో బోయపల్లి శ్రీనివాస్‌గౌడ్, శంకర్‌నాయక్, గోసుల శివ, సత్యనారాణ, తిరుపతయ్య, బాలవర్ధిరాజు, మోహన్‌రెడ్డి, దామెర శ్రీను, తరి గోవర్ధన్, యాదయ్య తదితరులు పాల్గొన్నారు.

కొండమల్లేపల్లి : బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో కొండమల్లేపల్లి మండల కేంద్రంలోని స్థానిక అంబేద్కర్ చౌరస్తా వద్ద ఆదివారం సీఎం రేవంత్‌రెడ్డి దిష్టిబొమ్మను దహనం చేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ నాయకులు లింగారెడ్డి, దస్రానాయక్, రమావత్ రమేస్‌నాయక్, గుండెబోయిన లింగంయాదవ్, శంకర్‌నాయక్, పాండునాయక్, గుండాల వెంకటయ్య, సురేష్, వెంకటయ్య, యాదగిరి, కోటేష్‌నాయక్, కొండల్‌యాదవ్ పాల్గొన్నారు.

చింతపల్లి : రైతులకు ఇవ్వవలసిన వర్షాకాల రైతు భరోసా ఎగ్గొట్టిన కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న విధానాలకు నిరసనగా బీఆర్ఎస్ ఆధ్వర్యంలో ఆదివారం ధర్నా నిర్వహించారు. అనంతరం సీఎం రేవంత్ రెడ్డి దిష్టి బొమ్మను దహనం చేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షులు దొంతం చంద్రశేఖర్ రెడ్డి నాయకులు ఎల్లంకి చంద్రశేఖర్, బీఆర్ఎస్ పార్టీ ప్రచార కార్యదర్శి రవి, రామారావు, కొండల్ నాయక్, మోహన్, ఖాలేద్, శంకర్, కృష్ణ యాదవ్, యాదయ్య, పాపయ్య పాల్గొన్నారు.



హాలియా : సీఎం రేవంత్‌రెడ్డి దిష్టిబొమ్మ దహనం చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు



దేవరకొండ : రాస్తారోకో చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు



డిండి : నిరసన తెలుపుతున్న బీఆర్ఎస్ నాయకులు

యువత డ్రగ్స్‌కు దూరంగా ఉండాలి

మిర్యాలగూడ అర్బన్ : యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని, మత్తుకు బానిసలుగా మారి తమ జీవితాలను నాశనం చేసుకోవద్దని మిర్యాలగూడ డీఎస్పీ కె.రాజశేఖరరాజు అన్నారు. ఆదివారం షీ టీం, జనమైత్రి ఫౌండేషన్ ఆధ్వర్యంలో కైరేలి పాఠశాలలో విద్యార్థులకు నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. విద్యార్థి దశనుంచి చెడు అలవాట్లకు దూరంగా జీవితాలు బాగుపడతాయని, డ్రగ్స్, మాదకద్రవ్యాలకు అలవాటు పడటం వలన దొనందిన విషయాలపై దృష్టి పెట్టకుండా ఆరోగ్యం క్షీణించడంతో పాటు అలవాటుగా మారి నేర ప్రవృత్తివైపు దారి తీస్తుందని వివరించారు. విద్యార్థులు విద్యార్థి దశ నుంచే తమ హక్కులు, బాధ్యతలను తెలుసుకుని అనుకున్న లక్ష్యాన్ని చేరుకునేందుకు కష్టపడాలని సూచించారు. డ్రగ్స్ విక్రయాలు సాగించే వారి వివరాలు తెలిస్తే టోల్ ఫ్రీ నంబర్‌కు గాని పోలీసులకు సమాచారం అందించాలని వారి వివరాలు గోప్యంగా ఉంచి డ్రగ్స్ సరఫరా చేసే వారి ఆటకట్టిస్తామని తెలిపారు. ఈ సదస్సులో షీటీం ఎస్ఐ నరేష్, ఏఎస్ఐ బిక్షం, ఉపాధ్యాయులు కృష్ణకాంత్‌నాయక్, వెంకట్‌రాం, ఫౌండేషన్ వ్యవస్థాపకులు ఎండి.మునీర్, పల్లె కిశోర్‌కుమార్, జాజుల కృష్ణ, కైరేలి స్కూల్ కరస్పాండెంట్ షేక్ అహ్మద్, రషీద్, రహీంఖాన్, చరణ్, రాఘవ, షాహిద్, యాదగిరి, విజయ్, సైదులు, దోణాచారి, లక్ష్మణ్, అంజి పాల్గొన్నారు.



అవగాహన సదస్సులో మాట్లాడుతున్న డీఎస్పీ రాజశేఖరరాజు

ట్రాఫిక్‌కు అంతరాయం కలిగిస్తే చర్యలు తప్పవు



వీధి వ్యాపారస్తులకు జరిమానా విధిస్తున్న మున్సిపల్ సిబ్బంది

హాలియా : పట్టణంలోని జాతీయ రహదారికి ఇరువైపులా వీధి వ్యాపారస్తులు తమ వ్యాపారాలు చేసుకుంటూ ట్రాఫిక్‌కి అంతరాయం కలిగిస్తే చట్టపరమైన చర్యలు తప్పవని హాలియా ఎస్ఐ సతీశ్‌రెడ్డి హెచ్చరించారు. హాలియా మున్సిపాలిటీ, పోలీస్‌శాఖ ఆధ్వర్యంలో ఆదివారం పట్టణంలోని పుట్ పాత్‌పై వీధి వ్యాపారులు వ్యాపారం చేసుకుంటూ ట్రాఫిక్‌కు అంతరాయం కలిగించిన పలు వీధి వ్యాపారస్తులకు జరిమానా విధించారు. ఈ సందర్భంగా ఎస్ఐ సతీశ్‌రెడ్డి మాట్లాడుతూ రోడ్డుకు ఇరువైపులా వీధి వ్యాపారస్తులు తమ వ్యాపారాలు కొనసాగించడం వల్ల ట్రాఫిక్ సమస్య ఏర్పడి వాహన రాక పోకలకు ఇబ్బందులు ఎదురవుతున్నాయన్నారు. రోడ్లపై పార్కింగ్ చేసి వ్యాపారాలు నిర్వహించే వీధి వ్యాపారస్తులకు పలుమార్లు హెచ్చరించిన తమ ఆదేశాలను ఖాతరు చేయకపోవడం వల్ల జరిమానా విధించినట్లు తెలిపారు. రోడ్లపై వ్యాపారాలు నిర్వహించి ట్రాఫిక్‌కి అంతరాయం కలిగించే వీధి వ్యాపారస్తులకు భారీ జరిమానా తప్పదని ఎస్ఐ సతీష్‌రెడ్డి హెచ్చరించారు. కార్యక్రమంలో మున్సిపాలిటీ వర్క్ ఇన్‌స్పెక్టర్ సతీష్‌చారి, బిల్ కలెక్టర్ శ్రీశైలం గౌడ్, సిబ్బంది పాల్గొన్నారు.

గీత వృత్తిదారుల సమస్యలు పరిష్కరించాలి

దేవరకొండ : ప్రభుత్వం గీత వృత్తిదారుల సమస్యలు పరిష్కరించాలని ఆ సంఘం దేవరకొండ నియోజకవర్గ గౌరవ అధ్యక్షుడు చింతపల్లి పుల్లయ్య, అధ్యక్షుడు కుంభం జయరాములు అన్నారు. ఆదివారం గీత పనివారల సంఘం 67వ వార్షికోత్సవాన్ని దేవరకొండలోని పల్లా పర్వత్‌రెడ్డి భవన్‌లో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గీత పనివారల సంఘం జెండాను ఆవిష్కరించి వారు మాట్లాడారు. 1957లో నాటి వరంగల్ జిల్లా గార్లలో ఏర్పడిన గీత పనివారల సంఘం నిర్వహించిన చారిత్రాత్మక ఉద్యమాలు, పోరాటాల ఫలితంగా వేలం విధానం రద్దు అయినట్లు వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎండీ. మైనొద్దీన్, కాటం గోవర్ధన్, కుంభం సత్తయ్య,జెల్ల నారయ్య, ఎరుకలి పుల్లయ్య, అంజయ్య, లక్ష్మయ్య పాల్గొన్నారు.



గీత పనివారల సంఘం జెండా ఆవిష్కరిస్తున్న పుల్లయ్య

క్లుప్తంగా

ఓబీసీ మోర్చా పట్టణ అధ్యక్షుడిగా సోములు

మిర్యాలగూడ టౌన్ : భారతీయ జనతా పార్టీ అనుబంధ ఓబీసీ మోర్చా పట్టణ అధ్యక్షుడిగా మండల బొట్టు సోములును నియమిస్తూ ఆదివారం బీజేపీ జిల్లా పార్టీ అధ్యక్షుడు నాగం వర్షిత్‌రెడ్డి ఆదేశాల మేరకు పట్టణ బీజేపీ అధ్యక్షుడు తుమ్మలపల్లి హన్మంతరెడ్డి నియామకపత్రం అందజేశారు. తన నియామకానికి అన్ని విధాలుగా సహకరించిన నాయకులకు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలియజేశారు.

జిల్లా వైస్ ప్రెసిడెంట్‌గా శైలేందర్

చందంపేట : తెలంగాణ రాష్ట్ర పంచాయతీ కార్యదర్శుల సంఘం నల్లగొండ జిల్లా వైస్ ప్రెసిడెంట్‌గా కొమ్ము శైలేందర్, జాయింట్ సెక్రటరిగా బొల్లెపల్లి శంకరయ్యలు నియమితులయ్యారు. అలాగే ఎగ్జిక్యూటివ్ మెంబర్‌గా ఓర్సు సత్యనారాయణ, నియమితులు కాగా నూతన సభ్యులకు టీఎన్‌జీఓ దేవరకొండ డివిజన్ వైస్ ప్రెసిడెంట్ గొరేటి జంగయ్య నియామకపత్రం అందజేసి సన్మానించారు.

జీఓ నంబర్ 29తో ఎస్సీ, ఎస్టీలకు నష్టం

మిర్యాలగూడ టౌన్ : జీఓ నంబర్ 29 అమలుతో ఎస్సీ, ఎస్టీ ఉద్యోగుల నియామకాల్లో తీవ్ర నష్టం జరుగుతుందని బంజారా ఉద్యోగుల సంఘం రాష్ట్ర కన్వీనర్ మాలోతు దశరథ నాయక్ అన్నారు. ఆదివారం స్థానికంగా జరిగిన బంజారా ఉద్యోగుల సంఘం సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ఉద్యోగ, ఉపాధ్యాయుల నియామకాల్లో మెరిట్ కమ్ రోస్టర్ పాటించాలని కోరారు. ఈ సమావేశంలో ఆ సంఘం నాయకులు తిరుపతినాయక్, మక్లానాయక్, జామ్లానాయక్, రమేష్‌నాయక్, సైదానాయక్, శ్రీనునాయక్, హనుమంతు నాయక్, రాంబాబునాయక్ తదితరులున్నారు.

22నుంచి కేఎల్ శత జయంతి ఉత్సవాలు

మిర్యాలగూడ టౌన్ : హైదరాబాద్‌లోని తెలుగు విశ్వవిద్యాలయం పబ్లిక్ గార్డెన్ తెలంగాణ నాంపల్లి ఎన్టీఆర్ కళా మందిరంలో ఈనెల 22, 23వ తేదీల్లో తొలిమండలిక నాటక రచయిత కోదాటి లక్ష్మీనర్సింహ్మారావు(కేఎల్) శత జయంతి ఉత్సవాల నాటకోత్సవం నిర్వహిస్తున్నట్లు తెలంగాణ నాటక సమాజాల సమాఖ్య వ్యవస్థాపకులు తడకమళ్ల రామచందర్‌రావు తెలిపారు. ఆదివారం స్థానికంగా ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రోడ్ల, భవనాలు, సినిమాటోగ్రాఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి, సినీ గేయ రచయిత సుద్దాల అశోక్‌తేజ, పూర్వ సాహిత్య అకాడమి చైర్మన్ జూలూరి గౌరీశంకర్‌లతో పాటు పలువురు ప్రముఖులు హాజరవుతున్నారని, ఈ ఉత్సవాలను విజయవంతం చేసేందుకు కళాకారులు భారీగా తరలిరావాలని కోరారు.

క్రీడలతో మానసిక ఉల్లాసం

గుర్రంపోడు : క్రీడలతో విద్యార్థుల్లో మానసికోల్లాసం కలుగుతుందని మాజీ ఎంపీపీ చనమల్ల మాధవి అన్నారు. ఆదివారం మండలంలోని కొప్పోలు జెడ్పీ ఉన్నత పాఠశాలలో జిల్లా స్థాయి ఖోఖో ఎంపిక పోటీలను ప్రారంభించి మాట్లాడారు. గ్రామంలో భవిష్యత్‌లో రాష్ట్రస్థాయి ఖోఖో పోటీలు నిర్వహించేందుకు కృషిచేస్తానని హామీ ఇచ్చారు. మాజీ జెడ్పీటీసీ గాలి రవికుమార్ మాట్లాడుతూ కొప్పోలు గ్రామం నుంచి ఎంతో మంది క్రీడాకారులు ఎదిగారని, క్రీడలకు తమ వంతు సహాయ సహకారులు అందిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఖోఖో సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదరిశ నాతి కష్ణమూర్తి, ఎంఈఓ యాదగిరి, గ్రామ నాయకులు రాధాకష్ణ, శ్రీనివాస్, శంకర్, నగేష్, సురేష్, పీఆర్టీయూ మండల శాఖ అధ్యక్షుడు ఎండీ గౌస్‌మొయినుద్దీన్ ఉన్నారు.

విదేశీ విద్యానిధికి నిధులు విడుదల చేయాలి



మంత్రి పొన్నం ప్రభాకర్‌కు వినతి పత్రం అందజేస్తున్న బీసీ సంఘం నాయకులు

మిర్యాలగూడ టౌన్ : మహాత్మాజ్యోతి బాపూలే బీసీ విదేశీ విద్యానిధి పథకానికి నిధులను విడుదల చేయాలని, విద్యార్థుల సంఖ్యను 300నుంచి 3వేల మందికి పెంచాలని కోరుతూ ఆదివారం హైదరాబాద్‌లో బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్‌కు బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి జాజుల లింగంగౌడ్ ఆధ్వర్యంలో వినతిపత్రం అందజేశారు. విదేశాల్లో చదువుతున్న మెరిట్ బీసీ విద్యార్థులకు రాష్ట్ర ప్రభుత్వం ఒక్కొక్క విద్యార్థికి రూ.20లక్షల చొప్పున విదేశీ విద్యానిధి పథకం అమలు చేస్తుందని, ఆది నుంచి ఆశతో విద్యార్థులు విదేశాలకు చదువుకునేందుకు వెళ్లారని, రెండు సిజన్ల నుంచి విద్యార్థుల ద్వారా దరఖాస్తులను తీసుకోవడం లేదని, ఆ తరువాత వారిని పట్టించుకోవడం లేదని ఆ పత్రంలో పేర్కొన్నారు. ఈ ఏడాదిలో జనవరి, ఆగస్టు మధ్యలో 5వేల అభ్యర్థుల నుంచి దరఖాస్తులను స్వీకరించినట్లు తెలిపారు. ఆయన వెంట బడేసాబ్, రవీందర్ ఉన్నారు.

ఐద్వా రాష్ట్ర మహాసభల పోస్టర్ ఆవిష్కరణ

వేములపల్లి(మాడుగులపల్లి) : ఈనెల 21, 22, 23 తేదీల్లో భద్రాద్రికొత్తగూడెంలో నిర్వహించే ఐద్వా రాష్ట్ర 4వ మహాసభల పోస్టర్‌ను ఐద్వా జిల్లా సహాయ కార్యదర్శి పాదూరి గోవర్ధని ఆదివారం మాడుగులపల్లి మండలంలోని పాములపాడు గ్రామంలో ఆవిష్కరించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ మహిళలపై జరుగుతున్న దాడులను అరికట్టడంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పూర్తిగా విఫలమయ్యాయన్నారు. మహిళలకు రూ.2500 భరోసా నగదు అందించాలని, బస్సుల సంఖ్యలను పెంచాలన్నారు. కార్యక్రమంలో ఇందిర, పద్మ, మంగమ్మ, పిచ్చమ్మ తదితరులు పాల్గొన్నారు.



పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న ఐద్వా నాయకులు

ఘనంగా పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



ఆనాటి ఉపాధ్యాయులతో విద్యార్థులు

నాగార్జునసాగర్ : పెద్దవూరలోని సిద్ధార్థ విద్యానికేతన్ ఉన్నత పాఠశాలలో 1997–98లో 10వతరగతి చదివిన విద్యార్థులంతా నాగార్జునసాగర్ హిల్‌కాలనీలోగల న్యూకిడ్స్ పాఠశాలలో ఆదివారం ఆత్మీయ సమ్మేళన కార్యక్రమం నిర్వహించారు. సుదూర ప్రాంతాల నుండి వచ్చిన వారంత ఒకే వేదికపై కలిశారు. ఆనాడు విద్యాబుద్ధులు చెప్పిన ఉపాధ్యాయులను మెమొంటో, శాలువాలతో ఘనంగా సన్మానించారు. తమ చిన్ననాటి జ్ఞాపకాలను, తిపి గుర్తులను నెమరు వేసుకున్నారు.ఆనాడు తమతో పాటు చదువుకున్న విద్యార్థి అకాల మరణం చెందడంతో వారి సతీమణికి రూ.10,500లు నగదును ఆపాఠశాల ఆనాటి కరస్పాండెంట్ వడ్లపల్లి వెంకటేశ్వర్‌రెడ్డి, ఉపాధ్యాయులు అందజేశారు. ఈ గ్రూపులో ఉన్నటువంటి వాళ్లంతా ఒక కమిటీగా ఏర్పడి నెలకు కొంత సమాకూర్చి, కష్టకాలంలో ఉన్నటువంటి వారికి చేయూత నందించే విధంగా చర్యలు తీసుకోనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆనాటి ఉపాధ్యాయులు, రాంరెడ్డి, జానీపాషా, సురేందర్, సుజాత, వెంకటయ్య, శర్మ, జానయ్యలు, విద్యార్థులు రామంజిరెడ్డి, జ్యోతి, మోహన్‌రెడ్డి, దేవేందర్, శేఖర్‌రెడ్డి, వినోద్ పాల్గొన్నారు.

చట్టసభల్లో బీసీలకు 50శాతం రిజర్వేషన్లు కల్పించాలి

మిర్యాలగూడ టౌన్ : బీసీల జనాభా ప్రాతిపదికన చట్టసభల్లో బీసీలకు 50శాతం రిజర్వేషన్లు కల్పించాలని మిర్యాలగూడ బీసీ జేఏసీ కోరింది. ఆదివారం పట్టణంలోని ఎన్ఎస్‌పీ క్యాంపులో మహాత్మాజ్యోతిబా పూలే (బీసీ) భవనంలో బీసీ జేఏసీ నాయకులు కోల సైదులు ముదిరాజ్ అధ్యక్షతన నిర్వహించిన సన్నాహక సమావేశంలో ఆ సంఘం నేతలు కోల సైదులు, అన్నభిమోజు నాగార్జునాచారి, చిరుమర్రి కృష్ణయ్య, మారం శ్రీనివాస్, తమ్మడబోయిన అర్జున్, బంటు సైదులు, పొదిల శ్రీనివాస్, రాపోలు పరమేష్, తిరుమలగిరి అశోక్‌లు మాట్లాడారు. అదే విధంగా నవంబరు 3న మిర్యాలగూడలో బీసీ చైతన్య సదస్సును నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ సదస్సును విజయవంతం చేసేందుకు బీసీలు రాజకీయాలకు అతీతతంగా తరలిరావాలన్నారు. ఈ చైతన్య సదస్సుకు శాసన మండలి సభ్యులు తీన్మార్ మల్లన్న, బీసీ అగ్రనేతలు నేతి విద్యాసాగర్, ఆర్. కృష్ణయ్య, జాజుల శ్రీనివాస్ గౌడ్, రిటైర్డ్ ఐఏఎస్ చిరంజీవులు, మేకపోతుల నరేందర్ గౌడ్‌లు హాజరవుతున్నట్లు తెలిపారు. ఈ సమావేశంలో బీసీ సంఘాల నాయకులు సత్యం, జయరాజు, కవిత, సత్యనారాయణ, నాగభూషణం, సైదులు, మహేష్ గౌడ్, మెరళి యాదవ్, సత్యం, సత్యనారాయణ, శిరసనగండ్ల ఈశ్వరాచారి, మురళి, సోమలింగం, సరిత, సైదమ్మ, దుర్గమ్మ, యాదమ్మ పాల్గొన్నారు.



బీసీ సంఘాల సమావేశంలో పాల్గొన్న నాయకులు

సొసైటీ డబ్బులను కాజేసిన వారిపై చర్యలు తీసుకోవాలి



నిరసన వ్యక్తం చేస్తున్న ఎఫ్‌సీఐ గోదాం లేబర్ వర్కర్స్ యూనియన్ నాయకులు

మిర్యాలగూడ : ఎఫ్‌సీఐ కోఆపరేటీవ్ సొసైటీలో హమాలీ కార్మికుల డబ్బులను కాజేసిన వారిపై చర్యలు తీసుకోవాలని శివవెంకటసాయి ఎఫ్‌సీఐ గోదాం లేబర్ వర్కర్స్ యూనియన్ కార్యనిర్వాహక అధ్యక్షుడు ధనావత్ చిన్నపాండు, ప్రధాన కార్యదర్శి పాంచాలినాయక్‌లు డిమాండ్ చేశారు. ఆదివారం స్థానిక అమరవీరుల స్థూపం వద్ద నిరసన తెలిపి వారు మాట్లాడారు. కో ఆపరేటీవ్ సొసైటీ అధికారులతో యూనియన్ నాయకులు అధికారులతో కుమ్మక్కై ఫోర్జరీ సంతకాలతో రూ.3కోట్లు, 17ఎకరాల భూమిని కాజేశారని ఆరోపించారు. వారిపై చట్టరిత్యా చర్యలు తీసుకోని హమాలీ కార్మికులకు న్యాయం చేయాలని కోరారు. ఈ విషయంపై ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేసినా పట్టించుకోవడం లేదన్నారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి కాజేసిన డబ్బులను రికవరి చేసి కార్మికులకు అందించి న్యాయం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో బాలునాయక్, పాండు, సేవా, చంద్రయ్య, జాను, బబ్లు, మహేశ్వర్‌రావు, వెంకటేశ్వర్‌రావు, హేమా పాల్గొన్నారు.

నారాయణ విద్యాసంస్థలపై చర్యలు తీసుకోవాలి

మిర్యాలగూడ అర్బన్ : ఆదివారం కూడా బడులు నడుపుతున్న నారాయణ విద్యాసంస్థలను సీజ్ చేయాలని ఎస్ఎఫ్ఐ మిర్యాలగూడ డివిజన్ అధ్యక్షులు ముడావత్ జగన్‌నాయక్ అన్నారు. ఆదివారం బడులు నిర్వహిస్తుండటంతో నారాయణ విద్యాసంస్థల వద్ద నిరసన వ్యక్తం చేసిన అనంతరం ఆయన మాట్లాడారు. చదువులను బట్టీ పట్టిస్తూ విద్యార్థులను మానసికంగా దెబ్బతీస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. జిల్లా విద్యాధికారులు ఈ విషయంపై స్పందించి నారాయణ విద్యాసంస్థల గుర్తింపును రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ నాయకులు సుమాన్, నాగేష్, ప్రేమ్, కిరణ్, తరుణ్, వెంకన్న, కార్తిక్, ప్రసాద్, ఉదయ్ తదితరులు పాల్గొన్నారు.

బీఎస్పీ నియోజకవర్గ నూతన కమిటీ ఎన్నిక

హాలియా : బహుజన సమాజ్ పార్టీ (బీఎస్పీ) సాగర్ నియోజకవర్గ నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఆదివారం హాలియా పట్టణంలో ఆ పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు తక్కెళ్లపల్లి శ్రీనివాస్ అధ్యక్షతన జరిగిన ముఖ్య కార్యకర్తల సమీక్ష సమావేశానికి బీఎస్పీ జిల్లా అధ్యక్షుడు మామిడి సైదులు ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. సాగర్ నియోజకవర్గంలో బీఎస్పీ నిర్మాణంలో భాగంగా నియోజకవర్గ నూతన కమిటీని నియమించినట్లు తెలిపారు. నియోజకవర్గంలో బీఎస్పీ బలోపేతానికి నూతన కమిటీ సభ్యులు పని చేయాలని కోరారు. అనంతరం సాగర్ నియోజకవర్గ బీఎస్పీ పార్టీ అధ్యక్షుడిగా రావులపాటి రవిశంకర్, ఉపాధ్యక్షుడిగా జిల్లా శేఖర్, ప్రధానకార్యదర్శిగా బొల్లెంపల్లి శంకర్, నిడమనూరు మండల అధ్యక్షుడిగా బాసిపాక శివను ఎన్నుకొని నియామకపత్రాలను అందజేశారు.

బాధిత కుటుంబానికి ఎమ్మెల్సీ కోటిరెడ్డి పరామర్శ



నివాళులర్పిస్తున్న ఎమ్మెల్సీ ఎంసీ కోటిరెడ్డి

హాలియా : అనుముల మండలంలోని నాయుడుపాలెం గ్రామానికి చెందిన బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు కందుల పుల్లయ్య కుమారుడు కందుల రాంమోహన్‌రావు అనారోగ్యంతో శనివారం రాత్రి మృతి చెందాడు. విషయం తెలుసుకున్న ఎమ్మెల్సీ ఎంసీ కోటిరెడ్డి ఆదివారం నాయుడుపాలెం గ్రామంలోని బాధిత నివాసానికి వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ ఎంసీ కోటిరెడ్డి మృతి చెందిన రాంమోహన్‌రావు పార్థివదేహానికి పూల మాల వేసి నివాళులర్పించి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సంతాపం తెలిపారు. పరామర్శించిన వారిలో బీఆర్ఎస్ నాయకులు వీర్రాజు, లక్ష్మణ్‌నాయక్, హజారిగూడెం మాజీ ఉపసర్పంచ్ జలీల్ పాషా, మంగ్యా నాయక్, యువనాయకులు దుబ్బా శివాజీ తదితరులు పాల్గొన్నారు.

వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలి

తిరుమలగిరి(నాగార్జునసాగర్) : గ్రామీణ ప్రాంత ప్రజలకు ఏర్పాటు చేసే ఉచిత వైద్యశిబిరాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని యశోద మల్టిస్పెషాల్టీ ఆస్పత్రి మెనేజింగ్ డైరెక్టర్ చేగొండి కృష్ణాయాదవ్ అన్నారు. హాలియా పట్టణానికి చెందిన యశోద మల్టీస్పెషాల్టీ ఆస్పత్రి ఆధ్వర్యంలో ఆదివారం మండలంలోని చింతలపాలెం గ్రామంలో మెగా వైద్యశిబిరాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా డాక్టర్ హర్షితరెడ్డి ఆధ్వర్యంలో గ్రామంలో పలు రకాల వ్యాధులతో ఇబ్బందులు పడుతున్న రోగులకు ఉచితంగా చికిత్స నిర్వహించి మందులు పంపిణీ చేశారు. సుమారు 200 మందికిపైగా చికిత్స నిర్వహించి మందులు పంపిణీ చేసినట్లు కృష్ణా యాదవ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో సిబ్బంది రవి, రాజు, అశోక్, కాశయ్య, పాల్గొన్నారు.

జేవీవీ ఆధ్వర్యంలో వైద్యశిబిరం

మిర్యాలగూడ టౌన్ : పట్టణంలోని నవజ్యోతి ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో జేవీవీ ఆధ్వర్యంలో మూర్ఛ, పక్షవాతం ఇతర వ్యాధులపై ఆదివారం వైద్యశిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రముఖ నరాల వైద్యులు గోపాలం శ్రీమన్నారయణ ఆధ్వర్యంలో 250మంది పరీక్షలు నిర్వహించినట్లు తెలిపారు. అనంతరం ఇరిగేషన్ ఏఈ అనుపమా శ్రీశైలం నాలుగు నెలలకు సరిపడా మందులను రోగులకు ఉచితంగా అందజేశారు. ఈ సందర్భంగా జేవీవీ ప్రతినిధులు రమణారెడ్డి, శ్రీనివాస్‌లు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో జేవీవీ జిల్లా అధ్యక్షులు సుదర్శన్‌రెడ్డి, శ్రీనివాస్‌చారి, శ్రీనివాస్‌రెడ్డి, సత్యనారాయణరావు, నషీమా, మహిత, కోటానాయక్, హరి, ప్రకృతి, శ్రీనివాస్, శ్యాంకుమార్, రామచంద్రయ్య, ఉస్మాన్ అలీ పాల్గొన్నారు.



మిర్యాలగూడ టౌన్ : మందులు పంపిణీ చేస్తున్న డాక్టర్ గోపాలం శివన్నారాయణ

ఐఎంఏ ఆధ్వర్యంలో..

వేములపల్లి : మండలంలోని శెట్టిపాలెం గ్రామంలో ఆదివారం ఐఎంఏ ఆధ్వర్యంలో పేదలకు ఉచిత వైద్యశిబిరాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలోని సుమారు 200మందికి వైద్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులను పంపిణీ చేశారు. అనంతరం వైద్యులు సతీష్, కిశోర్‌లు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో వైద్యులు రాజు, జానకిరాములు, బాలాజీ, వసంత, వాసవి, నాయకులు కట్టా మల్లేష్‌గౌడ్, మజ్జిగపు సుధాకర్‌రెడ్డి, బోయ సైదులు పాల్గొన్నారు.

ఆర్థిక సాయం అందజేత

మిర్యాలగూడ : రోడ్డు ప్రమాదంలో గాయపడిన మహిళ కుటుంబానికి వీబీఎం ఫౌండేషన్ డైరెక్టర్లు ఎన్‌సీ.భరత్‌రెడ్డి, వంశీ, మీనన్‌లు ఆదివారం రూ.10వేల ఆర్థిక సాయం అందజేశారు. నిడమనూరు మండలం బొక్కమంతలపాడు గ్రామానికి చెందిన గ్యార విక్రమ్, భార్య శివరాణి తమ 7నెలల పాపతో కలిసి ద్విచక్ర వాహనంపై పీఏపల్లిలో అత్త గారి ఇంటికి వెళ్తుండగా హాలియా సమీపంలో వెనుక నుంచి లారీ ఢీకొట్టింది. దీంతో శివరాణి తోపాటు 7నెలల పాపకు తీవ్ర గాయాలయ్యాయి. వీరిని మిర్యాలగూడ ఏరియా ఆస్పత్రిలో చేర్పించి ప్రథమ చికిత్స నిర్వహించి పరిస్థితి విషమంగా ఉండడంతో హైదరాబాద్ నిమ్స్‌కు తరలించగా 7నెలల పాప మృతిచెందింది శివరాణికి వైద్యులు చికిత్స నిర్వహించి ఆపరేషన్ చేశారు. వృత్తిరీత్యా కూలీ అయిన వీరు ఆర్థిక ఇబ్బందులతో ఉండడంతో మిర్యాలగూడ పట్టణానికి చెందిన వీబీఎం ఫౌండేషన్ డైరెక్టర్లు బాధితురాలి భర్త విక్రమ్‌కు రూ.10వేల ఆర్థిక సహాయం అందజేశారు.



ఆర్థిక సాయం అందజేస్తున్న ఫౌండేషన్ సభ్యులు

బస్సు సౌకర్యాన్ని సద్వినియోగం చేసుకోవాలి

తిరుమలగిరి(నాగార్జునసాగర్) : మండలంలోని కృష్ణపట్టె మీదుగా నడిగడ్డకు వెళ్లే బస్సు సౌకర్యాన్ని ఆ ప్రాంత ప్రజలు సద్వినియోగించుకోవాలని యువజన కాంగ్రెస్ నియోజకవర్గ ఉపాధ్యక్షుడు మేరావత్ మునినాయక్ అన్నారు. ఆదివారం మండలంలోని నాయకునితండాలో నడిగడ్డ బస్సును ఆయన పునః ప్రారంభించి మాట్లాడారు. రెండేళ్లుగా బస్సు సౌకర్యం నిలిచిపోవడంతో మారుమూల ప్రాంతమైన కృష్ణ పట్టె ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారని తెలిపారు. ఈ విషయాన్ని స్థానిక ఎమ్మెల్యే జయవీర్‌రెడ్డి, మాజీ మంత్రి జానారెడ్డి దృష్టికి తీసుకువెళ్లగా స్పందించిన నాయకులు సంబంధిత శాఖ అధికారులతో మాట్లాడి బస్సు సౌకర్యాన్ని మరలా కల్పించడం సంతోషకరమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు హచ్చు నాయక్, శౌరీ నాయక్, రామయ్య, నాయక్, బిచ్చాలు, నాగేందర్, శ్రీను, హనుమా, మోతీ, నాగరాజు, రంగసాయి, పాండు నాయక్, రామారావు, దేవుజ, పాల్గొన్నారు.